ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -54 పేజీలు - 08 వెల - 06/-
గురువారం 5 జూన్ 2025

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



**: తేదీలు ఖరారు చేసిన కేంద్రం**

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారు**

**జులై 21 నుంచి ఆగస్టు 12 వరకు సమావేశాలు**

**పహల్గామ్ దాడి, ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు విపక్షాల డిమాండ్**

**ప్రత్యేక భేటీకి ప్రధానికి విపక్ష ఎంపీల లేఖ**

**జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ ):**
కీలక బిల్లులు, జాతీయ భద్రత అంశాలపై చర్చకు అవకాశం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మొత్తం 23 రోజుల పాటు సాగే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు,

మిగతా 2లో



# విజయోత్సవంలో విషాదం

- ఐపీఎల్ విజేత ఆర్‌సీబీ అభినందన సభలో ఘటన
- విషాదాన్ని ఊహించలేదు : కర్నాటక సీఎం సిద్ధరామయ్య
- ప్రధాని మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ సహా పలువురి విచారం
- స్టేడియం కెపాసిటీ 30వేలు, వచ్చింది రెండు లక్షల మందికి పైనే
- ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా

## బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట

# 11మంది మృతి..

# 47మందికి గాయాలు



బెంగళూరు **జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ )::**
విజయోత్సవ సభ కాస్తా విషాదంగా మారింది. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మంగళవారం జరిగిన ఐపీఎల్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విజయం సాధించిన నేపథ్యంలో ఆ బృందాన్ని సన్మానించడానికి కర్నాటకలోని బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సన్మాన కార్యక్రమానికి వచ్చే తమ అభిమాన ఆటగాళ్లను చూసేందుకు వేలాదిగా అభిమానులు, ప్రజలు స్టేడియానికి పోటెత్తారు. స్టేడియం గేట్లు తెరవగానే ఒక్కసారిగా లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. దీంతో తోపులాట మొదలైంది. జనాన్ని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జి కూడా చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ విషాద ఘటనలో ఆరేండ్ల బాలికతో సహా 11మంది మృతి చెందగా, 47మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు.

మిగతా 2లో

# అధికారులకు కొత్త టార్గెట్

**ఆగస్టు 15 కల్లా 15 లక్షల 'బంగారు కుటుంబాలను' మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం**

**'మార్గదర్శి' నమోదు, దత్తత ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశం**

**ఇప్పటివరకు 70 వేలకు పైగా కుటుంబాలకు 'మార్గదర్శుల' ద్వారా సహాయం**



అమరావతి, **జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ ):**
రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 (ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు-పంచాయతీ) కార్యక్రమంలో భాగంగా, ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి 15 లక్షల 'బంగారు కుటుంబాలను' మార్గదర్శులు దత్తత తీసుకునేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు.

మిగతా 2లో

## ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం

# సానుకూలం



**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**ఏడాది పాలనలో అంతా బాగానే పనిచేశారు**

**ప్రజా సమస్యలపరిష్కారమే ఎజెండాగా ముందుకు**

**బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన**

**15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా**

**సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే ఆమోదం.**

**248మంది కానిస్టేబల్ల ప్రమోషన్లకు ఓకే**

**పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు**

**వైఎస్సార్ కడప జిల్లాగా మార్పునకు ఆమోదం**



అమరావతి, **జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఏడాది పరిపాలన అంతా బాగుందని, మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సిఎం చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు.

మిగతా 2లో

# జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'..

**డిప్యూటీ సీఎం పవన్ ప్రశంస**

**రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన 'యువగళం' పాదయాత్ర**

**ఈ పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని పవన్, ఇతర మంత్రులకు అందజేసిన లోకేశ్**

**యువగళం పుస్తకంపై డిప్యూటీ సీఎం ప్రశంసల జల్లు**



2లో



# రాజోలిలో ఇథనాల్ చిచ్చు

- రాజోలిలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల తీవ్ర ఆగ్రహం
- పెద్ద ధన్వాడ వద్ద ఉద్రిక్తత, భారీగా పోలీసుల మోహరింపు
- ఫ్యాక్టరీ నిర్మాణానికి కంపెనీ యత్నం, రైతుల అడ్డుపాటు
- నిర్మాణ స్థలంలో టెంట్లు పీకేసి, సామగ్రి ధ్వంసం చేసిన ఆందోళనకారులు
- పనిచేయడానికి వచ్చిన కూలీలను రాళ్లతో తరిమికొట్టిన రైతులు
- పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసుల యత్నం

2లో

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

# సర్కార్ సానుకూలం



**ఉద్యోగ సంఘాల నేతలతో జరిగిన సమావేశంలో స్పష్టంచేసిన సబ్ కమిటీ**

**ఉద్యోగుల మస్యలపైత్రీమెన్ కమిటీ ఇచ్చిననివేదికను అధ్యయనం**

**: డిప్యూటీసిఎంభట్టి స్పష్టీకరణ**

హైదరాబాద్ : **జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఉద్యోగుల సమస్యలపై గురువారం కేబినెట్ సమావేశంలో చర్చిస్తామని, దీనిపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి కేబినెట్‌కు నివేదించి పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం

మిగతా 2లో

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

(మొదటి పేజి తరువాయి)

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మొత్తం 23 రోజుల పాటు సాగే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు, జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతుల వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, అనంతరం భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వ్యవహారాలపై పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చర్చించాలని విపక్షాలు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, వర్షాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందని సమాచారం.పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన పరిణామాలు, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రభుత్వ పెద్దలు మౌనం వహిస్తున్నారని, దీనిపై ప్రజల్లో అనేక ప్రశ్నలున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ 16 ప్రతిపక్ష పార్టీలకు చెందిన 200 మందికి పైగా లోక్ సభ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడం, ట్రంప్ మధ్యవర్తిత్వంపై విపక్షాలు కేంద్రాన్ని నిలదీస్తున్నాయి. ఈ సమావేశాల్లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చే అవకాశం ఉంది.

# జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'..

## డిప్యూటీ సీఎం పవన్ ప్రశంస



**అమరావతి, జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ ):** రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేశ్... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్ తో పాటు, ఇతర మంత్రులకు లోకేశ్ అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృత మైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్లకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదని తెలిపారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా యువనేత లోకేశ్... పవన్ కల్యాణ్‌తో పంచుకున్నారు.

# రాజోలిలో ఇథనాల్ చిచ్చు

● రాజోలిలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల తీవ్ర ఆగ్రహం

(మొదటి పేజి తరువాయి)

పరిశ్రమ ఏర్పాటు వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న రైతులు బుధవారం ఆందోళనను ఉధృతం చేసి, నిర్మాణ ప్రాంతంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసానికి పాల్పడ్డారు.. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది.పెద్ద ధన్వాడ వద్ద గాయత్రి కంపెనీ ఇథనాల్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే, ఈ పరిశ్రమ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దాదాపు 12 గ్రామాల ప్రజలు ఈ ఆందోళనలో పాలుపంచుకుంటున్నారు. మంగళవారం కంపెనీ ప్రతినిధులు పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కూలీలను తీసుకురావడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది.

ఈ నేపథ్యంలో, బుధవారం ఉదయం పెద్ద ఎత్తున రైతులు, మహిళలు పరిశ్రమ ఏర్పాటు చేయతలపెట్టిన ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసుల బందోబస్తు ఉన్నప్పటికీ, ఆందోళనకారులు నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను పీకివేశారు. అక్కడున్న సామగ్రిని ధ్వంసం చేశారు. పనులు చేసేందుకు వచ్చిన కూలీలను రాళ్లతో తరిమికొట్టడంతో వారు భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ ఘటనతో పెద్ద ధన్వాడలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సమాచారం అందుకున్న పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రైతులను శాంతింపజేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. అయినప్పటికీ, రైతులు తమ ఆందోళన విరమించేది లేదని, పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేస్తుండటంతో ఉద్రిక్తత కొనసాగుతోంది.

# అధికారులకు కొత్తటార్గెట్

(మొదటి పేజి తరువాయి)

ఇందుకు అనుగుణంగా 'మార్గదర్శి' నమోదు ప్రక్రియను, దత్తత కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణల అనంతరం వచ్చిన పీపీపీ (ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం) తరహాలోనే ఇప్పుడు పీ4 విధానాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.నేడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో జీరో పావర్టీ పీ4 కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ పేరును 'స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్'గా మార్చాలని సూచించారు. అమరావతి రాజధాని నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ పీ4 విధానానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. రాజధాని కోసం భూములిచ్చిన 29 వేల మంది రైతులను భాగస్వాములను చేసి, వారికి సంపద సృష్టించామని గుర్తుచేశారు. ఇదే స్ఫూర్తితో ప్రతి బంగారు కుటుంబాన్ని ఒక మార్గదర్శి దత్తత తీసుకుని, వారి అభివృద్ధికి పాటుపడేలా చూడాలని అన్నారు. పీ4 కార్యక్రమ పురోగతిని ప్రతి 10 రోజులకు ఒకసారి స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. అనంతరం అధికారులు రూపొందించిన పీ4 లోగో నమూనాలను ఆయన పరిశీలించారు.పీ4 కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు మిలాప్, ప్రాజెక్ట్ డీప్, రంగ్ దే, భార్గో వంటి పలు సంస్థలు భాగస్వాములుగా సహకారం అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయని అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 19,15,771 కుటుంబాలను 'బంగారు కుటుంబాలు'గా గుర్తించగా, వీరిలో 70,272 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. దత్తత తీసుకున్న కుటుంబాలలో అత్యధికంగా 26,340 బీసీ కుటుంబాలు, 14,024 ఎస్సీ కుటుంబాలు, 13,115 ఎస్టీ కుటుంబాలు ఉన్నాయని అధికారులు సమావేశంలో పేర్కొన్నారు.

# ప్రాజెక్టులకు నిధుల సమీకరణకు కేంద్రం సానుకూలం

(మొదటి పేజి తరువాయి)



ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కేబినెట్ సమావేశంలో.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మంత్రులందరం అభినందనలు తెలిపామని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత.. ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వివరించారు.. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు సిఎం తెలిపారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టలకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగు తోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు పంపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్ట్‌లు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడి పోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు. ఇకపోతే సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం ఇచ్చింది.

గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం అభించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చారు. వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలని నిర్ణయించారు. పలు సంస్థలకు భూకేటాయింపులు, హోమ్ శాఖ కు భూ కేటాయింపులు రాయితీల కల్పన పై మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నింబధనల సవరణలకు ఆమోదం లభించింది.. ఏపీ షాప్స్ అండ్ ఎస్టాబిలిష్ మెంట్ బిల్లు 2025 చట్టంలో నింబధనల సవరణలకు ఆమోదముద్ర పడిందన్నారు.. విశాఖపట్నంలో యాత్రి నివాస్ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఇచ్చిన నిధులకు సంబంధించి ర్యాటి ఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. క్వామ్ టమ్ వ్యాలీకి సంబంధించి స్కూళ్ళు దగ్గర నుంచి యూనివర్సిటీల వరకు ఇన్వాల్వ్ అయ్యేలా చూడడంతో పాటు- 50 ఎకరాల కేటాయిస్తు నిర్మయం తీసుకున్నామని పార్థసారథి వెల్లడించారు. యోగాంధ్ర కార్యక్రమం కోసం మాస్ ర్యాలీలు చేయాలి.. అందరూ పాల్గొనేలా చర్యలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించామని అన్నారు. తెలుగు సినిమా సెలెబ్రిటీలు కూడా యోగలో పాల్గొనేందుకు పర్యాటక శాఖా మంత్రి చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి తెలిపారు.. మరోవైపు, ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి ముగ్గురుమంత్రులు హాజరు కాలేక పోయారు.

దేవాదాయశాఖా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి.. రవాణా శాఖా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి.. పెట్టు-బడులు మౌలిక సదుపాయాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశానికి హాజరుకాలేదు.. దీనిపై ముందుగానే సీఎం చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్టుగా తెలుస్తోంది..

# విజయోత్సవంలో విషాదం

(మొదటి పేజి తరువాయి)





కాగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భయపడుతున్నారు.తొక్కిసలాట జరిగిన ప్రాంతం వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. చెప్పులు చెల్లాచెదురుగా పడివున్నాయి. తొలుత విధానసౌధలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్‌లు క్రీడాకారుల బృందాన్ని సన్మానించారు. అక్కడి నుంచి వారు స్టేడియానికి రావాల్సి ఉంది. ఈలోగానే ఈ విషాదం సంభవించింది. తొక్కిసలాట కారణంగా క్రీడాకారుల సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. స్టేడియంవైపు వెళ్ళే మెట్రోలు, ఇతర వాహనాలను కూడా ఆపేశారు.

ఈ విషాదాన్ని ఊహించలేదు : సీఎం సిద్ధరామయ్య

## రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా

ఇంతటి విజయోత్సవ సమయంలో ఇలాంటి విషాదాన్ని అస్సలు ఊహించలేదని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. విధానసౌధ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అంచనాలకు మించి జనాలు స్టేడియానికి పోటెత్తారని అన్నారు. విధానసౌధకు వెలుపల దాదాపు లక్ష మంది ఆర్‌సీబీ ఫ్యాన్స్ గుమిగూడారని తెలిపారు. కానీ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగలేదన్నారు. "చిన్నస్వామి స్టేడియంలో దాదాపుగా 30వేలమంది పడతారు, కానీ గేట్ల వద్ద దాదాపు రెండు మూడు లక్షలమంది ఉన్నారు. తోపులాట ఉంటుందని ఊహించాం. రాత్రే ఫైనల్ మ్యాచ్ జరిగింది, ఉదయానికి మేం సన్నద్ధం కావాల్సి వచ్చింది. కాకపోతే ఇంత జనాన్ని ఊహించలేదు" అని ముఖ్యమంత్రి చెప్పారు. అయినా చేయగలిగినంతవరకూ ఏర్పాట్లు చేశామన్నారు. మృతి చెందిన వారిలో ఎక్కువమంది యువతేనని ఆయన విచారం వ్యక్తం చేశారు.

## బీజేపీ రాజకీయాలు చేస్తోంది

ఈ ఘటన విషయంలో బీజేపీ తీరును సిద్ధరామయ్య తప్పుబట్టారు. అనూహ్యంగా వచ్చిన జనం కారణంగా ఈ సంఘటన జరిగినా.. ప్రతిపక్ష బీజేపీ దీనిపై రాజకీయాలు చేస్తోందనీ, కానీ తాను అలా చేయాలనుకోవడం లేదని సీఎం అన్నారు. భద్రతా యంత్రాంగం వైఫల్యమా లేక మరేదైనా ఉందా అనే విషయం తేల్చుకునేందుకు మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించినట్టు చెప్పారు. 15రోజుల్లో నివేదిక వస్తుందని ఆయన అన్నారు. ఈ తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి ఉచిత చికిత్సనందిస్తామని తెలిపింది.

పోలీసులను నిందించొద్దు : డిప్యూటీ సీఎం

తొక్కిలాటపై పోలీసులను తప్పు పట్టవద్దని డిప్యూటీ సీఎం డి.కె శివకుమార్ అన్నారు. "పరిస్థితిని చూసి దానికి తగినట్టుగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. ప్రణాళికలను కూడా మార్చాం. చేయగలిగినదంతా చేశాం. అయినా, ఆ జనాన్ని నియంత్రించడం ఎవరి వల్లా కాలేదు. ఇందుకు పోలీసులను నిందించరాదు" అని ఆయన చెప్పారు.

వ్యవధి లేదుమంగళవార రాత్రే ఫైనల్ మ్యాచ్ జరగటం.. ఆ తర్వాత రోజే ఈ వేడుకలను నిర్వహించటంపై అందరిలోనూ ప్రశ్నలను కలగజేస్తున్నాయి. ఈ వేడుకలను తర్వాత నిర్వహించి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదనీ, ఇంత తక్కువ వ్యవధిలో ఎందుకు నిర్వహించారని అంతా అనుకుంటున్నారు. అయితే, ఆర్‌సీబీ తరఫున ఆడిన క్రీడాకారుల్లో చాలామంది ఈ రాత్రికే దేశాన్ని వీడాల్సి ఉన్నది. వారికి ఉన్న ఇతర కార్యక్రమాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ సన్మాన సభను ఇంత తక్కువ వ్యవధిలో ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి నసీర్ అహ్మద్ చెప్పారు.

## ప్రధాని, రాహుల్, ఖర్గే ప్రభృతుల ఖండన

తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద సమయంలో తన మనస్సు బెంగళూరులోనే ఉందన్నారు. కేంద్రరక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రం ఆందోళనను వ్యక్తం చేశారు. మనిషి జీవితం కంటే ఏ వేడుక కూడా ఎక్కువ కాదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. హృదయవిదారకంగా మారిన పరిస్థితుల పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు అవసరమైన సాయాన్ని కర్నాటక ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఈ ఘటనపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. గాయపడి, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలు పరామర్శించారు. కర్నాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలన్నారు. మాజీ సీఎం, ఎంపీ బసవరాజు బొమ్మై ఈ ఘటనపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. సరైన ప్రణాళిక లేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందనీ, ఇందుకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి డిమాండ్ చేశారు.

## బాధితులకు రూ. 5లక్షలు

తొక్కిసలాట ఘటనపై కర్నాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్పందించింది. దీనిపై విచారాన్ని వ్యక్తం చేసింది. మరణించినవారి కుటుంబాలకు రూ.5లక్షలు అందచేస్తామని ప్రకటించింది.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సర్కార్ సానుకూలం

(మొదటి పేజి తరువాయి)

మా ప్రభుత్వం బా ధ్యత, సానుకూలంగా స్పం దించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని ఆయన తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమా ర్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన స మాచారాన్ని కమిటీకి పలు దఫాలుగా వివరించారు.గత కొన్ని సం వత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గు రువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తె లిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభు త్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అం దించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే కేబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే తమ ప్రభుత్వం రాగానే మొదటి తారీకునే జీతాలు చెల్లిస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చామని, విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకుని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని, ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి, ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకుని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై కేబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు.

# మేం ఊహించిన దానికంటే ప్రజలు ఎక్కువగా 'వెన్నుపోటు దినం'లో పాల్గొన్నారు: సజ్జల

**అమరావతి, జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ ):** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తికాకముందే, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని వైసీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. వైసీపీ ఆధ్వర్యంలో జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని, ఇది ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల ఆగ్రహానికి నిలువెత్తు నిదర్శనమని వ్యాఖ్యానించారు. సజ్జల నేడు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మేము ఊహించినదానికంటే ఎక్కువగా ప్రజలు 'వెన్నుపోటు దినం'లో పాల్గొన్నారు. ఇది చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టం చేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్న తీరుపై ప్రజలు విసుగెత్తిపోయారు" అని ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే లక్షన్నర కోట్ల రూపాయలకు పైగా అప్పు చేసిందని, ఈ నిధులు ఏమయ్యాయో, ఏయే వర్గాలకు ప్రయోజనం చేకూరిందో చెప్పలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు."మా 'వెన్నుపోటు దినం' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అసమర్థతను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాం. కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైసీపీ. జగన్ నాయకత్వంలో... 15 ఏళ్లలో జరగాల్సిన అభివృద్ధిని కేవలం మూడేళ్లలోనే చేసి చూపించాం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 99 శాతం హామీలను నెరవేర్చాం. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు ఆపకుండా ప్రజలను ఆదుకున్నాం. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేశాం" అని సజ్జల గత వైసీపీ పాలనను గుర్తుచేశారు.

## పాములపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో

# ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాలు

**పాములపాడు జూన్ 4 రిపబ్లిక్ న్యూస్:**-యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాములపాడులోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మొదటి రోజు యోగా శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాములపాడు మండల (రెవెన్యూ ఆఫీసర్) తహసిల్దార్- జి.సుభద్రమ్మ మరియు మండల విద్యాశాఖ అధికారి-2 సుభాషిణి దేవి హాజరై ప్రారంభించడమైనది. ఈ యోగ శిక్షణ కార్యక్రమానికి సభాధ్యక్షులు లింగాల హెడ్మాస్టర్- గోపాల్ అధ్యక్షతన, మండల కోఆర్డినేటర్ %ు% ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. ఈ యోగ కార్యక్రమంలో శారీరకంగా మానసికంగా ఉండడానికి పాఠశాలలో డైలీ వన్ అవర్



విద్యార్థులకు యోగ కార్యక్రమాలు నిర్వహించాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించడం వల్ల మానసికంగా పిల్లలు ఎదుగుతారని ముఖ్య అతిథులు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండే. నాగరాజు, యోగా గురువు శివకుమార్, ఫిజికల్ డైరెక్టర్లు రాజశేఖర్, మండల (ఎమ్మార్పీ) మండల రిసోర్స్ పర్సన్స్ మహిళా విభాగంలో సుమలత, పురుషుల విభాగంలో సాయికుమార్, శ్రీనివాసులు, వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు రవికుమార్ శంషుద్దీన్, వార్డెన్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## పంట పొలాలకు వెళ్లే దారిని మూసివేసిన

# సోలార్ కంపెనీ యాజమాన్యం

**నిరసనగా సోలార్ గ్రీన్ కో కంపెనీ పనులు జరగకుండా అడ్డుకున్న రైతులు.**

**రహదారి కి అడ్డు లేకుండా తొలగిస్తేనే పనులు జరగనిస్తామన్న రైతులు ,కూలీలు.**

**తాసిల్దార్ జోక్యంతో ఆర్ఐ ,వీఆర్వో ఆందోళన వద్దకు వచ్చి హామీ ఇవ్వడంతో ధర్నా విరమించిన రైతులు, కూలీలు.**



**పాణ్యం ప్రతినిధి, మే 4, ప్రజా రిపబ్లిక్ న్యూస్,**

మండలంలోని పిన్నాపురం గ్రామం వద్ద గ్రీన్ కో సోలార్ కంపెనీ యాజమాన్య%శీ% వారు పిన్నాపురం గ్రామ రైతులు పంట పొలాలకు వెళ్ళు దారిని ఆక్రమించుకొని, అడ్డుకంచ వేయడంతో ఆగ్రహించిన గ్రామ రైతులు, కూలీలు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నేడు ఉదయం 8 గంటల నుండి సోలార్ కంపెనీ యొక్క పనులు, వాహనాలు అడ్డుకోవడం జరిగినది. మధ్యాహ్నం రెండు గంటల వరకు విధులకు ఆటంకం జరగడంతో కంపెనీవారు ,పోలీసులు ,రెవెన్యూ అధికారులను సంఘటన స్థలం దగ్గరికి వచ్చి రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మరియు రైతు సంఘాల నాయకులు, ప్రజలు మాట్లాడుతూ ఎన్నో ఎన్నో సంవత్సరాల నుండి తమ పంట పొలాలకు వెళ్ళటానికి దారిగా ఉన్నటువంటి స్థలాన్ని ఆక్రమించుకోవడం, అడ్డుకంచెను వేయటం చాలా అన్యాయమని, వెంటనే కంచెను తొలగించాలని, 212 సర్వే నంబర్లు అనేక సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న పేదలకు పట్టాలు, నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, బ్లాస్టింగ్ పనుల వలన ఇండ్లు దెబ్బ తిన్న వారికి నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, దౌర్జన్యంగా గ్రీన్ కోవారు కంది పంటలను దున్నివేసిన వారికి ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వకపోవడం అన్యాయమని ఇస్తామన్న నష్టపరిహారం వెంటనేఇవ్వాలని, గ్రామంలోని మొత్తం భూమిని సోలార్ వాళ్ళు ఆక్రమించుకోవడం వల్ల గ్రామంలోని ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు లాంటిపశువులకు కూడా మేతల్లేకుండా చేశారని, ఇది అన్యాయమని ఎదురు తిరిగి అడిగిన వారి పైన నిర్బంధాలు ప్రయోగిస్తున్నారని, అక్రమంగా పోలీసులు బనాయిస్తున్న కేసులను వెనక్కి తీసుకోవాలని చర్చలకు వచ్చిన రెవెన్యూ అధికారులకు విన్నవించారు. ఈ డిమాండ్స్ ను వెంటనే అమలు జరిగితే ఆందోళన విరమిస్తామని లేకుంటే కొనసాగిస్తామని చెప్పడంతో చర్చలకు వచ్చిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాము మరియు వీఆర్వో జ్ఞానేంద్ర వెంటనే తాసిల్దారు తో ఫోన్లో సంభాషించి ఈనెల ఆరవ తేదీన తాసిల్దారు రెవెన్యూ అధికారులు మరియు గ్రీన్ కో కంపెనీ వారు, పిన్నాపురం గ్రామ ప్రజలు రైతు సంఘాల నాయకుల సమక్షంలోనే సమస్యపై చర్చించి రైతులకు నష్టం కలిగించని విధంగా రాస్తా సమస్యను పరిష్కరిస్తామని, అప్పటివరకు కంపెనీ వారు ఎలాంటి అడ్డుకంచే వేయకుండా చర్యలు తీసుకోవాలని కంపెనీ వారికి సూచించి, మిగిలిన డిమాండ్స్ కూడా అదే రోజు అందరు సమక్షంలోనే చర్చించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన తాత్కాలికంగా విరమించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ .రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శులు టి. రామచంద్రుడు, టి. వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి యమ్, యన్. నాయక్, సిపిఎం జిల్లా నాయకులు పి .నరసింహ, వెన్న బాల వెంకట్, లక్ష్మణ్ తో పాటు ఐదు సంఘం జిల్లా నాయకులు సురేష్, వీరన్న, ప్రసాద్ లతోపాటు మౌలాలమ్మ, కృష్ణ, మా సుమయ్య, అలిపిర పిన్నాపురం గ్రామ రైతు కూలీలు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం

**ఎన్నికల లో హామీ ఇచ్చి,పజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం..**

**వెంటనే హామీ లు అమలు చేయాలి వైసీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి**









**కర్నూలు, ప్రతినిధి జూన్ 0 4 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్నికల్లో 143 సూపర్ సిక్స్ లాంటి పథకాలు ఇస్తానని చెప్పి%ొ%. అధికారం లోకి వచ్చి సంవత్సరం గడిచినా ఒకటి అమలు చేయలేని అసమర్థ కూటమి ప్రభుత్వమని వైసీపీ కర్నూలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి ధ్వజమెత్తా రు. బుధవారం వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం ఐ నది. నగరం లోని ఎస్ వి కాంప్లెక్స్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ వి మోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ..ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి వర్గం మహిళలు, రైతులు, నిరుద్యోగ యువత, బడుగు బలహీన వర్గాలు ఈ ప్రభుత్వ పాలన వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వాడుకున్న తరువాత మరిచిపోయి, ప్రజల విశ్వాసాన్ని ద్రోహించారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మన ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే కాకుండా, సామాజిక సాధికారత, మంచి పాలన, రాష్ట్ర అభివృద్ధిను ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు నడిపింది. ప్రజల అభ్యున్నతికి, సమానత్వానికి, సంక్షేమానికి పునాది వేసిన మన ప్రభుత్వం తరహా పాలనను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టింది.

# కర్నూలునగరంలో 2.38 లక్షల మందికి యోగా శిక్షణ

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**

**కర్నూలు, ప్రతినిధి జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**

బుధవారం నగరంలోని 137 సచివాలయాల పరిధిల్లో 2,38,192 మంది పౌరులకు, మూడు విడతల్లో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు నగరపాలక అదనపు ఆర్జీవి కృష్ణ తెలిపారు. బుధవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా ఖజానా వద్ద అదనపు కమిషనర్ ‘స్ట్రీట్ యోగా’లో పాల్గొని, ఆసనాలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను, నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో 2,19,377 లక్షల మందిని యోగా యాప్‌లో నమోదు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని ఆదేశించగా, ఆ సంఖ్యకు దాటి 2,38,192 మంది యోగా ఉచిత శిక్షణకు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. వారందరికీ ఆయా సచివాలయ పరిధిలో కార్యదర్శుల ద్వారా మూడు రోజుల



పాటు శిక్షణ ఇస్తున్నామని, తొలి దశ ప్రక్రియ ఇప్పటికే జరుగుతుందని చెప్పారు. వారంలోగా 2.38 మందికి శిక్షణ పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా యోగా యాప్‌లో నమోదు చేసుకున్న వారంతా ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న మెగా యోగా డే కార్యక్రమంలో పాల్గొనాలని అదనపు కమిషనర్ కోరారు.అనంతరం లక్ష్మీపురం, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అదనపు కమిషనర్ అకస్మిక




తనిఖీ చేశారు. హాజరు పట్టిక పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో మెరుగైన పారిశుధ్యం అందించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులు రానీయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, యోగా సంఘం కార్యదర్శి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి :- ఎస్ఎఫ్ఐ

**కర్నూలుప్రతినిధి జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలు నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర ఉపాధ్యక్షులు ఆర్యన్ సహాయ కార్యదర్శి ఆదిత్య , పృథ్వి మాట్లాడుతూలి నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐసీలు, ఓలంపియాడ్, సీబీఎస్ఇ ఇ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. ఆటస్థలం లేకుండా, సరైన విద్యా అర్హత లేని వారితో విద్యను బోధిస్తున్న కళాశాలలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలుకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి కళాశాల గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రుత్విక్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేంపెంట గ్రామంలో సి ఎస్ ఐ చర్చి విరామ బైబిల్ పాఠశాల శిక్షణ కార్యక్రమంలో గెలుపొందిన పిల్లలకు,యవనస్తులకు బహుమతులు ప్రధానం చేసిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు

**పాములపాడు, జూన్ 4 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో సిఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విరామ బైబిల్ పాఠశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు పాల్గొని, పిల్లలకు మరియు యవ్వనస్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరడగానికి ముఖ్య కారణం అయిన వేంపెంట సి ఎస్ ఐ పాస్టర్ దాసరి సురేష్ బాబు ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వేంపెంట,గుంతకందాల,




బానకచర్ల,వెంకటాపురం,తదితర గ్రామాల పిల్లలు మరియు యవ్వనస్థులు పాల్గొనడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమాలకు మా యొక్క సహకారం మీకు ఎల్లపుడు ఉంటుంది అని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు సంఘానికి తెలియజేశారు. అనంతరం చర్చి పాస్టర్, సంఘ పెద్దలు,యవ్వనస్థులు అంతర్జాతీయ సమాజ సేవకుడు %ు% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ని శాలువ కప్పి, మెడలో పూలమాలవేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్స్,సంఘపెద్దలు,మరియు బోనపల్లె సత్యరాజు,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ) ఆల్ఫ్రెడ్,రాజేష్,బోనపల్లె వినయ్,చిన్న హుస్సనయ్య,స్వాములు,రమేష్,యోసేపు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీఎం చంద్రబాబు పై మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే విమర్శలు






మంత్రాలయం జూన్5 రిపబ్లిక్ న్యూస్:- మంత్రాలయం నియోజకవర్గ మంత్రాలయం లో బుధువారం మంత్రాలయం లో వెన్నుపోటు దినం కార్యక్రమం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా వైయస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం మంత్రాలయం ఏమ్మెర్వో కు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాలుగు మండలాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాలనాగిరెడ్డి మాట్లాడుతూ 2024లో సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రములో ప్రజలకు ఆశ చూపించు ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది.వచ్చి సంవత్సర%శీ% అయిన కూడా ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు.సూపర్ సిక్స్ తో సహా 143హామీలను తుంగలో తొక్కడని మాట్లాడారు.ఈ కార్యక్రమం లో మంత్రాలయం నియోజకవర్గం నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజులు దోపిడీపై మరియు వసతుల ప్రమాణాలపై విచారణ జరిపించాలి

**ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేష్ డిమాండ్.**

**కర్నూలు ప్రతినిధి జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**



జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల వసతుల ప్రమాణాలపై విచారణ జరిపించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ గారికి పబ్లిక్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ ముఖ్యంగా కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లలో వసతుల కల్పనలో అంతంత మాత్రమే అయినా ఫీజుల్లో మాత్రం వెనక్కి తగ్గని వైనం మరియు కొన్ని స్కూళ్లలో కనీస సౌకర్యాలు కూడా లేని స్కూల్లో రంగురంగుల కరపత్రాలతో మా స్కూళ్లలో అత్యాధునిక లైబ్రరీ విశాలవంతమైన ఆట స్థలం అన్ని సౌకర్యాలు ఉన్నాయని చెప్పుకుంటూ కనీసం ఆటస్థలం కూడా లేని మరియు సెల్లార్లలో క్లాసులు చెప్తున్న స్కూలు ఎన్నో ఉన్నాయి. డిజిటల్ క్లాస్ రూమ్ లు కంప్యూటర్ ల్యాబు లు ఉన్న స్కూలులు ఒక్కటంటే ఒక్కటి లేవు మా స్కూలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు ఉన్నాయని ప్రైవేట్ పాఠశాలలు ఊదరగొడుతుంటాయి ప్రచారమే తప్ప వాస్తవంగా మెరుగైన ప్రమానాలున్న పాఠశాలలు చాలా తక్కువే అలాగే స్కూళ్లలో పనిచేసే టీచర్లను కొత్త అడ్మిషన్లు చేర్పించాలని వీధులు వీధులు తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని అత్యధిక ఫీజులు దోపిడీని అరికట్టాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మధు రాజేష్ కిరణ్ పాల్గొన్నారు.

# ఏడాది పాలన సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహణ

**అనంతపురం రూరల్ జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ ):**
జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్ ఆధ్వర్యంలో నారాయణపురం పంచాయతీ ఏ ఎస్ ఆర్ నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఆడపడుచులు వేసిన రంగవల్లులు ఆకట్టు కున్నాయి .అనంతరం ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన ఆడపడుచులకు బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో నైపుణ్యత కనపరచి అలంకరించిన మొదటి బహుమతిగా శ్రీదేవి పది వేల



రూపాయలు గెలుపొందింది. ద్వితీయ బహుమతిగా ఉమా మహేశ్వరి ఎనిమిది వేల రూపాయలు అందుకున్నారు. తృతీయ బహుమతిగా భవిష్య ఐదు వేల రూపాయలు బహుమతిగా పొందింది.నాలుగవ బహుమతి శ్రీవిద్య మూడు వేల రూపాయలను అందుకోగా,,ఐద వ బహుమతిగా మనీషా రూ. రెండు వేల రూపాయలను ఎంపీ అంబికా తో కలిసి



అహుడ చైర్మన్ వరుణ్ అందజేశారు. మిగిలిన 101 మంది మహిళలకుగాను ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు.కూటమి ప్రభుత్వంలో సుభిక్షంగా ఉన్నామంటూ మహిళలు హర్షం. వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నగర కమిటీ సభ్యులు, మహిళా నాయకురాలు,జనసైనికులు, వీర వనితలు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటికి అతికించిన హై వోల్టేజ్ విద్యుత్ స్తంభం

# పొంచి ఉన్న ప్రమాదం.

**అనంతపురం, రూరల్ జూన్ 3 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
రూరల్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న జగనన్న కాలనీ లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి.ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మూడు అంతస్తుల బిల్డింగ్ కు ఆనుకుని హైవోల్టేజ్ విద్యుత్ స్తంభం ఉంది. ఆ స్తంభం పై నుంచి ఇంటి మీద హై వోల్టేజ్ విద్యుత్ తీగలు వెళ్లాయి. వర్షాకాలం మొదలవడంతో భారీ వర్షం వస్తే బిల్డింగ్ మొత్తం వర్షపు నీటితో తేమగా ఉంటుంది. ప్రమాదవశాత్తు బిల్డింగ్ కు విద్యుత్ సరఫరా అయితే ఆ బిల్డింగ్ లో ఉన్న కుటుంబాలకు పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది.. నిత్యం రద్దీగా ఉన్న ప్రదేశం అది. హై వోల్టేజ్ విద్యుత్ తీగలు ఇంటి పైనుంచి వెళ్లడం ఒకింత స్థానికులను భయాందోళనకు గురిచేస్తుంది.చూసి చూడనట్లు వ్యవహరిస్తూ విద్యుత్ అధికారులు చోద్యం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వ ట్రాన్స్ కో అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# కూటమి ప్రభుత్వంలోనే విద్యకు అధిక ప్రాధాన్యత

### అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ -ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, కళ్యాణదుర్గం జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ )**కూటమి ప్రభుత్వంలోనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందనీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నాలుగు కేజీబీవీ జూనియర్ కళాశాలల అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్రంలో విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించి ఉన్నత చదువులు చదువుకునేలా చూస్తున్నారన్నారు. అనంతరం విద్య ఒక్కటే కాకుండా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృడంగా ఉండేందుకు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..బుధవారం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల ఆవరణంలో నియోజకవర్గంలోని కుందుర్పి, కంబదూరు, శెట్టూరు, కళ్యాణదుర్గంలోని



భవనాలకు శిలాపలకాలను ఆవిష్కరిం చారు. భూమిపూజా కార్యక్రమం నిర్వహించారు.ఒక్కో భవణానికి రూ.1.60 కోట్లతో నిర్మాణ పనులు జరగనున్నాయి..మొత్తం నియోజకవర్గంలోని నాలుగు భవనాలకు 6.40 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు.నాణ్యతలో ఏ మాత్రం



రాజిపడకుండా భవనాలు నిర్మించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు, అధికారులు,,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా యువగళం

### యువగళం పుస్తకంపై మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశంస

**అనంతపురం జూన్ 4 : ( రిపబ్లిక్ న్యూస్ )**
రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేష్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో పుస్తక ప్రతిని కేశవ్ తో పాటు, ఇతర మంత్రులకు లోకేష్ అందజేశారు. ఈ సందర్భంగా పయ్యావుల కేశవ్ గారు మాట్లాడుతూ నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృత మైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్ళకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేష్ ను ప్రశంసించారు.



# రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం

### డా నారాయణస్వామి

**అనంతపురం,వైద్యం జూన్ 4 ( రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లా త్వరిత చికిత్స కేంద్రం నందు డి ఎం హెచ్ ఓ , సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశానుసారం ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.జి .నారాయణస్వామి ఆధ్వర్యంలో జిల్లా నుండి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వంకర పాదాలు గల నవజాత శిశువుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగాప్రోగ్రాం ఆఫీసర్ డా నారాయణస్వామి మాట్లాడుతూ ప్రతి వెయ్యి మంది పిల్లల్లో ఒకరికి ఇలా వంకర పదాలతో




పుట్టే అవకాశం ఉందన్నారు.వీటికీ ప్రత్యేక కారణాలు ఏమీ లేవు ,కానీ తల్లి గర్భంలో ఉన్నప్పుడే శిశువు యొక్క అవయవ లోపాలను గుర్తించుటకు నేడు టిఫా స్కాన్ కూడా అందుబాటులో ఉందన్నారు వంకరపాదాలు గల నవజాత శిశువులకు డి ఈ ఐ సి సెంటర్ లో తగిన చికిత్స ఉచితంగా అందించబడుతుందన్నారు.దాదాపు 4-5 సార్లు పిండికట్లు కట్టిన తర్వాత ప్రత్యేకమైన షూ అమర్చడం జరుగుతుందన్నారు.పూర్తి నడక వచ్చేలోపు పిల్లలకు పాదాలు మామూలు స్థితికి వస్తాయన్నారు.ఇలాంటి పిల్లలకు ఉచితంగా సర్వీస్ ఇవ్వబడుతుందని, ఇప్పటి వరకు వంకర పాదాలతో 24-25 సంవత్సరంలో 30 మంది పిల్లలను గుర్తించి సంపూర్ణంగా చికిత్స ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో 10 మంది పిల్లలకు ఉచితంగా టెనోటామీ సర్జరీ చేయడం జరిగిందని ఇందులో 20 మంది పిల్లలు సాధారణ స్థితికి వచ్చారన్నారు.12 మంది పిల్లలు పర్యవేక్షణలో ఉన్నారన్నారు. జిల్లాలోని ప్రతి ప్రసవ కేంద్రం వద్ద ఇలాంటి పిల్లలను గుర్తించి డి ఈ ఐ సి సెంటర్ నకు వస్తే చికిత్స సులభతరం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రజిత, ఎంఓజగదీశ్ , ఫిజియోథెరపిస్టు డాక్టర్ దరీషా, క్యూర్ ఇండియా మైన, డి ఈ ఐ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొక్కిసలాటలో క్రికెట్ అభిమానులు మృతి చెందడం భాధాకరం

### : ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన పై ఒక ప్రకటనలో కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు... ఆర్సీబి క్రికెట్ జట్టు విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాటలో 8 మంది క్రికెట్ అభిమానులు మృతి చెందడం, 50 మంది కి పైగా గాయపడటం దురదృష్టకరమ్మన్నారు. వేడుకల్లో జరిగిన ఈ విషాదం తనను కలచివేసిందన్నారు.. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్న ఎం.పి.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు..

## నాటు సారా స్థావరాలపై సీఐ చంద్రహాస్ ఆకస్మిక దాడులు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 4)**
ఈరోజు నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటసార స్థావరాలపై దాడులు చేయడం జరిగింది అందులో భాగంగా కల్లూరు మండలం ఎర్రకత్వ తాండ లో 600 లీటర్ల



నాటసారాకు ఉపయోగపడు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగినది అనంతరం గ్రామసభ నిర్వహించి నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలని నాటసారా లేని గ్రామంగా తీర్చిదిద్దాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్ ఇంటెండెంట్ రాజశేఖర్ గౌడ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ మరియు ఎస్ఐ మారుతి ప్రసాద్ మరియు సిబ్బంది చంద్రపాల్ మధు పాల్గొన్నారు

# ఓటర్లను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు

### పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విమర్శ

**పత్తికొండ, :- ప్రతినిధి జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజాస్వామ్య దేశంలో దేవుళ్ళుగా భావించే ఓటర్లను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు నైజం అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విమర్శించారు. చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలను గుర్తు చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడాన్ని నిరసిస్తూ, వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినాన్ని పాటించారు. మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు వైసీపీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు వైఖరిని ఎండ కడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వైఎస్ఆర్సిపి శ్రేణులు కదం తొక్కారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని అధికారులకు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా నాలుగు స్తంభాల మండపం వద్ద ప్రజలను




ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడారు. ప్రభుత్వం ఇలాగే మొండివైఖరి అవలంబిస్తూ ప్రజలను మోసం చేస్తే వారికి అండగా ఉండి పోరాటాలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఎక్కడ ఉచిత బస్సు, ఎక్కడ అమ్మఒడి ఎక్కడ రైతు భరోసా, ఎక్కడ విద్యార్థులకు ఫీజు రీయిమెంట్స్ , ఎక్కడ నిరుద్యోగ భృతి ఎన్నికల ముందు ఈ పథకాలను అధికారం లోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని,అమలు చేయకుంటే



చొక్కా పట్టుకొని అడగండని నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో చెప్పలేదా. మరి మీరు ఏమి అమలు చేశారో చెప్పాలని నిలదీశారు. ప్రజల తరపున పోరాటం చేస్తామని కచ్చితంగా పథకాలు అమలు చేయాలని హెచ్చరించారు. వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని అమలు చేయని పక్షంలో ప్రజల పోరాడు.

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు -యస్ఏపి క్యాంపు బైపాస్‌పై వాహనాల ప్రయాణం

**కర్నూలు, ప్రతినిధి జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
బుధవారం నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం ఆయన యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్ళారి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించాలనే రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. 130 మీటర్ల బైపాస్ రహదారి నిర్మాణం నిర్మించి, యస్ఏపి క్యాంపు అంతర్గత రహదారికి అనుసంధానం చేసి, హైదరాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను ఇంటర్ నేషనల్ ఫంక్షన్ సమీపంలో నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. తద్వారా బళ్ళారి చౌరస్తాలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. రూ.85 లక్షలతో పనులను చేపట్టామని, ఇప్పటికే డబ్ల్యూబియం రహదారి పూర్తి అయిందని, మధ్యనున్న గేటును సైతం తొలగించడం జరిగిందన్నారు. బుధవారం నుండి వాహనాల ప్రయాణం మొదలైందని, త్వరలో బైపాస్



రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు.అంతకుముందు బుధవారపేట, సి.క్యాంపు రైతుబాజార్, అశోక్ నగర్, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. 15వ వార్డు బుధవారపేట మైదానంలో రూ.40 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. మొక్కలు, నడకబాట, వ్యాయమ పరికరాల పనులు పూర్తి అయ్యాయని కమిషనర్ తెలిపారు. అలాగే మారెమ్మ గుడి దగ్గర ప్రధాన మురుగు కాలువ వద్ద ప్రజలు వ్యర్థాలు వేయకుండా రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.



రైతు బజార్ నందు ర్యాంపు, రేకు షెడ్డు పనులను చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆనంద్ థియేటర్ హంద్రీ నదిలో వ్యర్థాలు తొలగించాలని, ఒడ్డున పచ్చదనం పెంపొందించాలని కమిషనర్ ఆదేశించారు.కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారులు అనిల్, రమేష్, టిపిఈలు మహేష్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం నిల్వలో వ్యత్యాసాలు ఉంటే చర్యలు

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం కలెక్టరేట్ జూన్ 04 (రిపబ్లిక్ న్యూస్ )**
చౌక దుకాణంలో నిల్వ ఉన్న ,స్టాక్ రిజిస్టర్ లో ఉన్న సరుకుల పరిమాణంలో ఎటువంటి తేడాలు ఉండరాదని, బియ్యం నిల్వలో వ్యత్యాసాలు తేడాలు ఉంటే చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. బుధవారం రూరల్ మండలంలోని పాపంపేట పరిధిలో ఉన్న చౌక ధరల దుకాణం నెంబర్ 54, 57 లను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అక్కడ ఉన్న కార్డుదారులతో ప్రభుత్వము అందిస్తున్న నిత్యవసర సరుకుల నాణ్యత ఎలా ఉన్నదో అడిగి తెలుసుకున్నారు. చౌక ధరల దుకాణదారులు సమయానికి అనుగుణంగా దుకాణాలను తెరిచి



ఉంచుతున్నారా లేదా అను విషయం మీద విచారణ చేయగా, కార్డుదారులు సమయానుసారంగా దుకాణములు తెరిచి ఉంచడం జరుగుతోందని తెలియజేశారు. తూకములలో ఏమైనా తేడాలు ఉంటే తెలపాలనగా, తూకంలో కరెక్ట్ గా ఉన్నవని, అదనపు చార్జీలు వసూలు చేయడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ షాపు డీలర్లు ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు చౌక దుకాణాలను ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు నుంచి 8 గంటల వరకు తెరిచి ఉంచాలన్నారు. అలాగే 65 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి వారి ఇంటి వద్దకే వెళ్లి నిత్యవసర సరుకులను అందజేయాలని ఆదేశించారు. ఎఫ్పి షాపు తనిఖీ నిర్వహించినప్పుడు చౌక



దుకాణం నెంబర్ 54 మరియు 57 నందు సరుకు నిల్వలలో తేడాలు ఉండడం తో 6ఏ కేసులు మరియు క్రిమినల్ కేసులు నమోదుచేయమని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో చౌక దుకాణం నెంబర్ 54 మరియు 57 డీలర్లపై 6%ూ% కేసులు మరియు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి టి.వెంకరేశ్వర్లు, ఏ.యస్.ఓ. జగన్ మోహన్ రావు, సి.యస్.డీటీ. రామకృష్ణ మరియు ప్రశాంత్ బాబు పాల్గొన్నారు.

## అధికారులు మరియు నాయకులు ప్రాణాలు కాపాడండి
# రోడ్డు పనులు మరమ్మతులు చేయండి

**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) ప్రతినిధి జూన్ 4**



చిత్తూరు జిల్లా. శాంతిపురం మండలం. రాళ్ళ బూదుగూరు . శ్రీరామ సర్కిల్. కుప్పం. కేజీఎఫ్ మెయిన్ రోడ్డు నందు పెద్దగా గుంత ఏర్పడి వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ఎంత జాగ్రత్తగా వాహనదారులు వాహనం నడిపినను రోజుకు ఒకటి రెండు వాహనదారులు కిందపడి ఇబ్బందులకు గురి అవుతున్నారు. సదరు రోడ్డు కొత్తగా వేస్తారన్న అధికారుల మాటలు నీటి మూటలై ఉన్నాయి. ఇకనైనా అధికారులు నాయకులు స్పందించి. సదురు రోడ్డు విషయంగా తగు చర్యలు తీసుకొని. వెంటనే నూతన నిర్మాణము చేపట్టి. వాహనదారులకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# కొడవల్లి గ్రామంలో రంగోలి



**కాకినాడ జిల్లా ప్రతినిధి**
**జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి సంవత్సరం కాలం అవుతున్న సందర్భంగా గొల్లప్రోలు మండలం కొడవల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పొరేషన్ యాదవ్ డైరెక్టర్. అక్క నారాయణమూర్తి ఆధ్వర్యంలో గ్రామం మహిళలతో రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్సార్సీపి ఈ ముక్తి నుండి ప్రజలు మా ఇంటికి వచ్చి సంవత్సరం కాలం గడిచి ఆనందంతో ఆడపడుచులంతా. రంగోలి కార్యక్రమాన్ని చేపట్టి అందాన్ని వ్యక్తం చేశారు



## ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం
### ఈ నెల 20లోగా జనాభా నిర్వహణ విధానంపై ఆలోచనలు పంచుకోండి
### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**




రాష్ట్రంలో జనాభా సమతుల్యత లక్ష్యంగా జనాభా నిర్వహణ విధానం (పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ)పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందని.. విధాన రూపకల్పనలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ప్రణాళిక శాఖ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తొమ్మిది ప్రశ్నలకు సంబంధించి విలువైన అభిప్రాయాలను ఈ నెల 20వ తేదీలోగా పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తోందని, రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించే యోచనలో ఉన్నట్లు వివరించారు. మారుతున్న ప్రజల అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలు, విధానాలు రూపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకొని, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

## స్వర్గీయ దేవినేని వెంకటరమణ కు ఘననివాలి అర్పించిన ఏరియా ఆసుపత్రి సిబ్బంది

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**



దేవినేని వెంకటరమణ 26 వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా ఆసుపత్రిలో చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు ఆనాడు స్వర్గీయ వెంకటరమణ కృషి పలితమే ఈ హాస్పిటల్ ఈ రోజు ఇంత అభివృద్ధి చెందిందని కొనియాడారు మునిసిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి మాట్లాడుతూ అభివృద్ధి అంటే రమణ గారు రమణ గారు అంటే అభివృద్ధి అని అందుకే ఈ రోజు వరకు ప్రజల గుండెలలో నిలిచిపోయారని అన్నారు ఈ కార్యక్రమం లో సూపరిండెంట్ సత్యనారాయణ హాస్పిటల్ సిబ్బంది మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము కాసర్ల లక్ష్మీనారాయణ కొండూరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## ముప్పాళ్ళ గ్రామంలో దేవినేని రమణ కి ఘన నివాళి





**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండల ప్రతినిధి, జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)** చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి దేవినేని రమణ 26వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు స్థానిక నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## గాన గంధర్వుడు స్వర్గీయ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మనులు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**



గాన గంధర్వుడుగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన స్వర్గీయ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు వారి కార్యాలయంలో బాలసుబ్రమణ్యం చిత్రపటానికి పుష్ప మాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలు గారు పాడుతా తీయగా కార్యక్రమాల ద్వారా అనేకమంది ఉత్సాహవంతులైన ప్రతిభ కలిగిన ఎందరో గాయని గాయకులను ప్రోత్సహించారని, అంతేకాకుండా తెలుగు చిత్రసిమకు విశేష కృషిని అందించారని మరియు దేవి దేవత స్తోత్రాలను స్తుతించి ప్రతినిత్యం అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి కల్పన, జ్యోతి, నాగ లక్ష్మి, సాయి ,మేఘన, ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు

# రోగరహిత జీవితం...
# యోగాతో సాధ్యం

- రోజువారీ జీవితంలో యోగా భాగం కావాలి
- యోగాసనాల సాధనతో శరీరానికి కొత్త శక్తి - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ









**విజయవాడ, జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**

భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరిస్తోందని.. ఇది మన దేశానికి గర్వకారణమని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా 15వ రోజు బుధవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్‌శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగులు, పెన్షనర్లతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ యోగాసనాలు వేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరి జీవితంలో యోగా సాధన భాగం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో పాటు వివిధ అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని.. ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల అభ్యసన ముఖ్యమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం వేలాదిమంది శిక్షకులను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతిరోజూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. యోగా సాధనను జీవితాంతం ఆచరించేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో రుజువైందని పేర్కొన్నారు. యోగా సాధనతో శరీరంలో నూతన శక్తి వస్తుందన్నారు. రోజువారి జీవితంలో చేసే ప్రతి పనిని మరింత ఉత్తేజంగా చేసేందుకు యోగా సాధన ఒక మంచి అవకాశమన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు వివరించారు.

**డ్రగ్స్ వద్దు బ్రో...**

కార్యక్రమంలో జిల్లా ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

తెలిసీతెలియని వయసులో కొందరు యువతీయువకులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని.. వారిని అలాంటి దురలవాట్ల నుంచి దూరం చేసేందుకు, డ్రగ్స్ రహిత రాష్ట్రం సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఈగల్ టీం (టోల్‌ఫ్రీ నంబరు 1972)కు ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలు అనేవి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని.. డ్రగ్స్‌ను సమాజం నుంచి దూరం చేసేందుకు ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాల్సిన అవసరముందన్నారు. డ్రగ్స్ అలవాటు అనేది భయంకరమైన వ్యాధిగా తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేసేందుకు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాల అంశంలో ప్రభుత్వానికి సమాచారం అందించాలని, డ్రగ్ రహిత సమాజం సాకారానికి కలిసిరావాలని కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా సైనిక సంక్షేమ అధికారి, సర్జన్ లెఫ్టినెంట్ కమాండర్ (రిటైర్డు) కళ్యాణవీణ.కె, మాజీ సైనికుడు జగన్ మోహన్, మాజీ సైనిక సంక్షేమ సంఘాలకు చెందిన సుబేదార్ కె.కె. నరసింహారావు(రిటైర్డ్), నాయబ్ సుబేదార్ మోటూరి శంకర రావు(రిటైర్డ్), ఇతర మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈగెల్ ఇన్‌స్పెక్టర్ టి.ధనుంజనాయుడు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, కాలుష్య నియంత్రణ ఈఈ పి.శ్రీనివాస్, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియదర్శిని, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# దేవినేని రమణది రాజకీయాలలో చెరగని ముద్ర

### సూర్యచంద్రులు ఉన్నంతకాలం దేవినేని రమణ, తంగిరాల ప్రభాకరరావు గుర్తుంటారు
### మాజీ మంత్రి దేవినేని ఉమా,ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**

స్వర్గీయ దేవినేని వెంకట రమణ 26వ వర్ధంతిని పురస్కరించుకొని కంచికచర్లలోని దేవినేని వెంకట రమణ ప్రణీత ఘాట్ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, ఏపి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పార్టీ నేతలతో కలిసి నివాళులు అర్పించారు. తొలుత కంచికచర్ల మండల కార్యాలయంలో పుణ్య దంపతులు రమణ ప్రణీతల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర మరియు జిల్లా రాజకీయాలలో దేవినేని వెంకటరమణ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 1994 లోనే నియోజకవర్గ రూపురేఖలను మార్చి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని రూపకల్పన చేసిన వ్యక్తి రమణ అని, నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలను తీసుకువచ్చి రైతన్నల చివరి ఎకరా వరకు నీరు అందించిన ఘనత రమణదన్నారు. ఆనాడు జన్మభూమి కార్యక్రమం పేరిట మన





అధినేత ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను నియోజకవర్గానికి తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయంగా జన్మభూమిని రూపకల్పన చేశారన్నారు. తంగిరాల ప్రభాకర రావు నిస్వార్థ నాయకుడిగా ఎమ్మెల్యేగా నియోజకవర్గ రాజకీయాలలో తనదైన ముద్రను వేసుకున్నారన్నారు. నియోజకవర్గంలో సూర్యచంద్రులు ఉన్నంతకాలం దేవినేని వెంకటరమణ తంగిరాల ప్రభాకర రావు నియోజకవర్గ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఇదే రోజు గత సంవత్సరం రాష్ట్ర ప్రజలు రాష్ట్రమంతటా భారీ మెజార్టీలను ఇచ్చి ఎన్డీఏ కూటమిని ఏర్పరచి ఏపీలో రాక్షస, విధ్వంసకర పాలకులకు స్వస్తి పలికారన్నారు. దేవినేని వెంకటరమణ తంగిరాల ప్రభాకరరావు ఆశయాల సాధనకు, వారి అడుగుజాడలలో పని చేస్తామని స్పష్టం చేశారు.

# జగన్ గత ఐదేళ్లు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు

**వైసీపీ నేతలు ఇంకా ఏం దోచుకుందామని రోడ్ల మీదకు వస్తున్నారు**

**ఈ సంవత్సర కాలంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందింది**

**తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్4 (రిపబ్లిక్ న్యూస్)**

ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం ఎంతో అద్భుతంగా పరిపాలన సాగిస్తోందని తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. స్వర్గీయ దేవినేని వెంకటరమణ 26వ వర్ధంతిని పురస్కరించుకొని నందిగామ పట్టణం రైతుపేట లో రమణ విగ్రహానికి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తొలుత





అంబారుపేట లో రమణ ప్రణీత విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ సెంటర్ నందు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల రాక్షస పాలనకు ప్రజల చరమగీతం పాడారని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ఏడాది పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. ఈరోజు ఇంకా ఏం దోచుకుందామని వైసిపి నేతలు రోడ్లమీదకు వస్తున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. నియోజకవర్గాన్ని ఐదేళ్లు భ్రష్టు పట్టించారని విమర్శించారు. రమణ తన నిరుపమాన సేవలతో ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం ఏర్పరుచుకున్నారని మరణించి 26 సంవత్సరాలు గడిచినా ఆయన పట్ల ప్రజల ఆదరణలో ప్రేమ ఆప్యాయతలలో ఎటువంటి మార్పు లేదని అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతకాలం స్వర్గీయ నందమూరి తారకరామారావు దేవినేని వెంకటరమణ తంగిరాల ప్రభాకర్ రావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. వారి స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దొడ్డ దేవరపాడు గ్రామం నందు స్వర్గీయ దేవినేని వెంకటరమణ 26వ వర్ధంతి

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, జూన్4 (రిపబ్లిక్ న్యూస్)
దొడ్డ దేవరపాడు గ్రామం నందు స్వర్గీయ శ్రీ దేవినేని వెంకటరమణ 26వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక తెదేపా నేతలతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.



## సుపరిపాలన మొదలై ఏడాది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్న
# నందిగామ నియోజకవర్గ జనసైనికులు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సుపరిపాలన మొదలై బుధవారానికి ఏడాది గడిచిన సందర్భంగా నేడు నందిగామ నియోజకవర్గం లో సంక్రాంతి మరియు దీపావళి ఒకేసారి వేడుకలు జరుపుకోవాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నందిగామ నియోజకవర్గంలోని జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు అందరూ కలిసి నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు తిలోదకాలు ఇచ్చేలా సాగిన గత వైసిపి పాలనను అంతమొందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో, రాష్ట్ర ప్రజలను ప్రగతి పథాన నడిపించే



కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయి విజయం నమోదు చేసుకొని నేటికీ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, వైసిపి నిరంకుశ పాలన నుండి ప్రజలకు పీడ విరుగుడైన రోజుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు మరియు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈరోజు నందిగామ పట్టణంలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం నందు ఈ విజయోత్సవాన్ని ఘనంగా, సంక్రాంతి ముగ్గులతో దీపావళి దీపాలతో జరుపుకుంటున్నాము. ఈరోజు ఒక నందిగామ లోనే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల ఉన్న అన్ని ప్రదేశాల్లో ఈ విజయోత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకుంటున్నారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సురా సత్యనారాయణ, బొమ్మిశెట్టి భాస్కరరావు,మెల్లెంపూడి గోపి, సురేష్,బండారుపల్లి సత్యనారాయణ,దేవిరెడ్డి శ్రీనివాస్,రామిరెడ్డి రమేష్,కొమ్మ నరేష్,వీరమహిళలు చలమల సౌందర్య,కొట్టె వెంకటనరసమ్మ ముత్యాల రోజా రమణి, కంభంపాటి రమాదేవి,జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఎస్ఆర్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు అభిమాని వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన జక్కుల లచ్చయ్య కూతురు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను పొనుగోటి శ్రీనివాసరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఆర్ అభిమానులు బొడ్డు రామస్వామి, నక్క లక్ష్మణ్ యాదవ్, జగిత్యాల జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుక రాజు యాదవ్, నాయకులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, యాగండ్ల గంగయ్య యాదవ్, ముచ్చర్ల తిరుపతి యాదవ్, జక్కుల సత్యనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య అధికారి డా.ప్రమోద్ కుమార్**





**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 04( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా ప్రజలంతా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య సిబ్బంది కూడా ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పరిధిలోని వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎండపల్లి మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( న్యూ పిహెచ్ సి ) లను సందర్శించి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ సీజనేబుల్ వ్యాధులు, రోగి నుండి ఇతరులకు సంక్రమించని వ్యాధులు, దోమల ద్వారా సంక్రమించే జ్వరాల పట్ల ఇంటింట సర్వే చేయడం గురించి, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసూతి సౌకర్యాల గురించి అవగాహన కల్పించి, సిబ్బంది మొత్తం ఈ దిశగా ప్రయత్నించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. పి.లవ కుమార్, డిపిఓ రవీందర్, సిహెచ్ఓ జగన్నాథం, సూపర్ వైజర్ లు మురళి, శ్యామ్, శ్రీధర్,శ్రీనివాస్, మనోరమ, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పి లు, ఇతర ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

**వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సేరి రాజేష్ రెడ్డి**

**టీఎస్ యూటీఎఫ్ ప్రచార జాత వాహనాన్ని ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్**

**నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల తోనే**

**టీవీవి రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్**





**వికారాబాద్ జిల్లా 4 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ పాఠశాలలో నేర్చుకున్న విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సెరి రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం
ప్రభుత్వ బడిలో పిల్లలను చేర్పింపు కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత వాహనం బొమ్మరాస్ పేట మండల కేంద్రంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సేరి రాజేష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పిస్తే నాణ్యమైన విద్య ను పొందవచ్చు అని అన్నారు. ప్రభుత్వ బడులను కావల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూపు దుస్తువులు ఇలా అన్ని ప్రభుత్వమే ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. అదే కాక నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు పౌష్టికాహారాన్ని అందిస్తుందని తెలియజేశారు కావున పిల్లల మంచి భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పేర్కొన్నారు. అంతేకాక మన పిల్లలు మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొని వస్తే బడి బలంగా ఉంటుందన్నారు. మన పిల్లల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల మార్గమని అన్నారు అదేవిధంగా తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, ప్రభుత్వ పాఠశాలలో అందిస్తుందని అన్నారు ఉచిత ఆరోగ్య పరీక్షలతో పాటు అత్యున్నత విద్యార్హత కలిగిన టీచర్లచే విద్యార్థులకు బోధిస్తున్నట్లుగా తెలియజేశారు. కావున విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలోనే పంపించాలని అన్నారు. పిల్లల చదువుల కోసం ఖర్చు చేయవలసిన పని ప్రభుత్వ పాఠశాలలో ఉండదని అన్నారు మన ఊరు మనబడి ,మన ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మౌలిక వసతుల కల్పనకు మెరుగైందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ వెంకట రత్నం , ప్రచార జత జిల్లా కార్యదర్శి రామచంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్, యుటిఎఫ్ జిల్లా నాయకులు ముత్తెప్ప, శివరాజ్, రత్నం, జమున, శివలీల, మరియు ఘోరారం, గోపాల్, అలియొద్దీన్, వెంకటయ్య తదితరులున్నారు.

## దళితుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ట్రైనీ ఎస్సై భార్గవ్ ను సస్పెండ్ చేయాలి

**- ఎమ్మార్పీఎస్ వెల్గటూర్ మండల శాఖ అధ్యక్షుడు చెన్న కుమారస్వామి**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 04( రిపబ్లిక్ న్యూస్)**
మాదిగ బిడ్డలను కులం పేరుతో దూషిస్తూ దురుసుగా ప్రవర్తించిన సైదాపూర్ ట్రైనీ ఎస్సై భార్గవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చేన్న కుమారస్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా సైదాపూర్ ట్రైనీ ఎస్సై భార్గవ్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ బత్తుల శంకర్, బత్తుల మహేందర్ దళిత యువకులను అకారణంగా దూషిస్తూ, విచక్షణా రహితంగా కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడి చేయడం హేయమైన చర్య అని, చట్టాన్ని పరిరక్షించాల్సిన బాధ్యతాయుతమైన అధికార హోదాలో ఉండి చట్టాన్ని ఉల్లంఘించి కుల అహంకారంతో విర్రవీగుతున్న



ట్రైన్ ఎస్సై పైన తక్షణమే ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి, విధుల నుంచి తొలగించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## బస్సు డ్రైవర్ చాకచక్యంతో
# ప్రయాణికులకు తప్పిన ప్రమాదం

**ప్రయాణం లో విరిగిన ఆర్టీసీ బస్సు**

**స్టీరింగ్ పిన్ బోల్ట్, కమాన్ పట్టి**

**ప్రజలతో బయట పడడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు**



**యాలాల 4 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
ప్రయాణంలో ప్రభుత్వ ఆర్టీసీ బస్సు యొక్క స్టీరింగ్ రాడ్ బోల్ట్ విరగడంతో అదుపుతప్పిన బస్సును డ్రైవర్ తన చాకచక్యంతో బస్సును పంట పొలాలలోకి తీసుకువెళ్లి నిల్పటంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాలకు వెళ్తే.. బుధవారం ఆర్టీసీ బస్సు (29 జెడ్ 1892) 75 మంది ప్రయాణికులతో యాలాల మండలంలోని కొత్తూరు నుంచి తాండూరు వైపుకు వస్తుంది ఈ క్రమంలో యాలాల మండల గౌనూర్ గ్రామ శివారులో బస్సు స్టీరింగ్ రాడ్ బోల్ట్ , విరిగి ఒక్కసారిగా కమాన్ పట్టి విరగడంతో బస్సు పక్కకు ఒరిగింది. దీంతో ప్రయాణికులుభయాందోళనకు గురయ్యారు. వెంటనే ఆర్టీసీ బస్సు డ్రైవర్ బాల్ రెడ్డి చాకచక్యంగా వ్యవహరించి బస్సును నెమ్మదిగా పంటపొలాలకు తీసుకుని వెళ్లి నిలబెట్టారు. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు డ్రైవర్ వెంటనే స్పందించడంతో ఆయన కు అభినందనలు తెలిపారు. మరో బస్సు రాగానే ప్రయాణికులను తరలించారు. డ్రైవర్ వల్లతాము ప్రాణాల నుంచి బయటపడ్డామని పలువురు డ్రైవర్ ను అభినందించారు. పాత బస్సులు కావడం ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ,కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని పలువురు పేర్కొన్నారు.

## మృతుని కూతురికి ఉచిత విద్య హామీ

**- తమ పాఠశాలలో చదివినన్ని రోజులు ఉచితమే - స్మార్ట్ కిడ్స్ పాఠశాల యాజమాన్యం**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 04( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఇటీవల సౌదీ అరేబియాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, పలువురు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న విషయం విధితమె. కాగా బుధవారం ధర్మారం మండల కేంద్రానికి చెందిన స్మార్ట్ కిడ్స్ పాఠశాల యాజమాన్యం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని ఇద్దరి కూతుళ్ళలో



నివంతిక కు ఈ విద్యా సంవత్సరం నుండి తమ పాఠశాలలో ఆమె విద్యను అభ్యసించిన కాలమంతా ఉచిత విద్యను అందిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ భూదారపు రమాదేవి,కరస్పాండెంట్ మహేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని, ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్యను అందిస్తున్న స్మార్ట్ కిడ్స్ యాజమాన్యాన్ని కొత్తపేట గ్రామ ప్రజలంతా అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

# అర్ధరాత్రి పశువుల రవాణా

**అడ్డుకోబోయిన యువకులపై దాడికి యత్నం**

**అటవీశాఖ అధికారి పై అనుమానాలు**

**పోలీసులకు ఫిర్యాదు**

**పశువుల రవాణా, యువకుల దాడిని ఖండించిన బిజెపి నాయకులు**



**వికారాబాద్ జిల్లా 4 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
ఓ అటవీశాఖ అధికారి సూత్రధారి గా దగ్గర ఉండి అర్థరాత్రి వేళ పశువులను తరలించడమే కాకుండా ,రవాణా ను అడ్డుకున్న యువకుల పై అక్రమార్కులు దాడికి ప్రయత్నించారు అని వారి పై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ ,అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ ,పట్టణ కార్యదర్శి అంతారం కిరణ్ ,పెద్దేముల్ మండల బిజెపి యువ నాయకులతో కలిసి తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డిని కలిసి పశువుల అక్రమ రవాణా, యువకుల దాడి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మీడియాతో మాట్లాడుతూ.. పెద్దేముల్ మండలం జనగామ గ్రామ శివారులో ఓ అటవీ శాఖ అధికారి సూత్రధారిగా ఫామ్ హౌస్ నుంచి మంగళవారం అర్ధరాత్రి సమయంలో డీసీఎం వాహనంలో సుమారు 16 నుంచి 20 పశువులను తరలిస్తున్నారని, ఈ విషయాన్ని తెలుసుకున్న బిజెపి యువకులు రమేష్ సాగర్, రాము, అంజి తరలింపును అడ్డుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. ఆ సమయం లో అక్రమ రవాణా పై డయల్ 100 కు కూడా ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించమని తెలిపారు. పోలీసులు సమయానికి అందుబాటులోకి రాలేకపోవడంతో అక్కడ ఉన్న అటవీశాఖ అధికారి దగ్గర ఉండి వాహనాలను తరలించారని పేర్కొన్నారు. తరలింపును అడ్డుకునే ప్రయత్నం చేయగా పశువుల తరలిస్తున్న అక్రమార్కులు యువకుల పై దాడి కి ప్రయత్నించారని తెలిపారు. దీంతో పెద్దముల్ పోలీస్ స్టేషన్ లో అక్రమార్కులపై ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. ఈ సంఘటన పై డిఎస్పి బాలకృష్ణ రెడ్డి కి యువకుల ద్వారా ఫిర్యాదు మరోసారి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదు పై నిజానిజాలను గుర్తించి వెంటనే అక్రమ రవాణా తరలిస్తున్న అక్రమార్కులను అలాగే అటవీశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరో మారు ఇలాంటి సంఘటనలు జరిగితే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని అన్నారు.



## రైల్వే డి.ఆర్.ఎమ్ గారితో ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు , ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సమావేశం...

**విజయవాడ సెంట్రల్, పశ్చిమ, మైలవరం నియోజకవర్గాల ఆర్.యు.బి, ఆర్.ఓ.బి లపై ప్రస్తావన**

**రైల్వే సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చిన డి.ఆర్.ఎమ్**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)**
సెంట్రల్, పశ్చిమ, మైలవరం నియోజకవర్గాల్లో నెలకొన్న రైల్వే సమస్యలపై ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణ ప్రసాద్ తో కలిసి డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ తో బుధవారం డి.ఆర్.ఎమ్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వసంత కృష్ణ ప్రసాద్ లకు డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.
ఈ సమావేశంలో ముందుగా ఎంపీ కేశినేని శివనాథ్ ,ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తో కలిసి సెంట్రల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను వివరించారు. 2009 నుంచి ఇప్పటి వరకు పూర్తికానీ గుణదల ఆర్.వో.బి ఎల్.సి నెంబర్ 7,8, 316 కి సంబంధించి ఆర్.యు.బిఆర్.ఓ.బికి డిపిఆర్ సిద్ధం అయిందని పనులు ప్రారంభం కాలేదని వివరించారు. వాంబే కాలనీ- దేవి నగర్ కట్ట వద్ద ప్రజలు రైల్వే ట్రాక్స్ దాటుతూ ప్రమాదాలకు గురి అవుతన్నారని, ఆ ప్రమాదాలను నివారించేందుకు అండర్ పాస్ లేదా ఆర్.యు.బిఆర్.ఓ.బి నిర్మించాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా సింగ్ నగర్ రెండో ఆర్.వో.బి గురించి చర్చించారు. ప్రజలు ట్రాఫిక్ కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పర్మిషన్ల కోసం అవసరమైన సహకారం అందిస్తామని రైల్వే అధికారులకి ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే ప్రస్తావించిన కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపాలిటీ అధికారులు-రైల్వే అధికారులు కలిసి జాయింట్ సమావేశం నిర్వహించాల్సి వుందని, త్వరలో ఆ సమావేశం ఏర్పాటు చేస్తామని రైల్వే అధికారులు తెలిపారు. ఈ సమస్యలపై డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ.పాటిల్ సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడారు. వీలైనంత త్వరగా ఆ పనులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో అడిషన్ డి.ఆర్.ఎమ్. పి.ఈ.ఎడ్విన్, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ గతిశక్తి మనోహర్ రెడ్డి, చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్.ఎల్.డి.ఎ. విష్ణువర్ధన్ రావు, సీనియర్ డి.ఈ.ఎన్. వరుణ్ బాబు, సీనియర్ డి.సి.ఎం. వి.రాంబాబు, సీనియర్ డి.వో.ఎమ్. డి.నరేంద్ర వర్మ పాల్గొన్నారు.

# సుపరిపాలన మొదలై ఏడాది

## కార్యక్రమాన్ని బుధవారం నంద్యాలలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన పి.ఏ.వి కాంప్లెక్స్ లోని జనసేనా ప్రధాన కార్యాలయంలో నందు రాచమడుగు చందు,సుందర్ ల ఆధ్వర్యంలో ఘణంగా సంబరాలు..






**నంద్యాల..జూన్ 04 (రిపబ్లిక్ న్యూస్)** సుపరిపాలన మొదలై ఏడాది కార్యక్రమాన్ని బుధవారం నంద్యాలలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన పి.ఎ.వీ.కాంప్లేక్స్ నందు గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో జనసైనికులు,వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉదయం జనసేనా పార్టీ వీరమహిళలు సంతోషం వ్యక్తం చేస్తు రంగవల్లుల ముగ్గులు వేశారు. తిరిగి రాత్రి మరోసారి ఆనందోత్సవాల మధ్యన దీపావళిని తలపించేలా బానసంచాలు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాక్షస పాలన ను కొనసాగించిందని కానీ ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కు ఆదరించి పట్టం కట్టారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో కు సంబంధించి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటుంది. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరింత మెరుగైన సుపరిపాలను అందించి ప్రజలందరినీ అన్ని విధాల ఆదుకుంటుందని ఈ సందర్భంగా రాచమడుగు తెలిపారు. నిన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెనాలికి వెల్లి రౌడీలకు మద్దతుగా వారికి సానుభూతి తెలిపేందుకు పోవడం చాలా హేయమైన చర్య అని ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారు. యువకులను ఏ విధంగా మభ్యపెడుతున్నారు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రాయుడు,రాచమడుగు రాంబాబు,మారారు గురు బాబు,జనసైనికులు శివ శేఖర్,రాజు,చిన్నా, పార్టీ వీర మహిళలు రాచమడుగు లక్ష్మీదేవి, జ్యోతి,మల్లేశ్వరి, ఆశా,ఉషా,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచిన రోజు

## మాజీ ఎమ్మెల్యే కాటసాని





**బనగానపల్లె జూన్ 4 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె నియోజకవర్గం లో వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యాలయ ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. బనగానపల్లి పట్టణం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం నుంచి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో వైఎస్ఆర్ పార్టీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల తహసీల్దార్ కు డిమాండ్ పత్రాన్ని అందజేశారుఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభావం ప్రజలకు చేస్తున్న మోసాన్ని వివరించడానికి వైఎస్ఆర్పిపి ఉద్యమ బాట పట్టిందని తెలిపారు. మామను వెన్నుపోటు పొడవడమే కాకుండా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెన్నుపోటు పొడవడం జరిగిందని చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాదికాలం అవుతున్న కూడా సూపర్ సిక్స్ తో సహా 143 హామీలను తుంగలో తొక్కడమే కాకుండా ప్రతినెల ఏదో ఒక వంకతో వైఎస్ఆర్ పార్టీ మీద అభాండాలు వేసి తప్పించుకోవడం జరుగుతుందని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం నీతి నిజాయితీతో కూడుకున్న ప్రభుత్వాన్ని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు, లోకేష్ లు బనగానపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న బీసీజెఆర్ టాక్స్ మీద నిజా నిజాలు తెలుసుకొని మంత్రివర్గం నుంచి బీసీ జనార్దన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ తెలుగుదేశం పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులు భారీ మూలం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మళ్లీ వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2.0 ను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి వత్తాసు పలుకుతున్న అధికారులు చవిచూడాల్సి వస్తుందని చెప్పారుఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గం లోని బనగానపల్లె, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల, కోవెలకుంట్ల మండలాల నుంచి పెద్ద ఎత్తున వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు

# నిరుపేద కుటుంబాన్ని ఆదుకుందాం

## దాతలు సాయం చేయాలి




కుప్పం నియోజకవర్గ( రిపబ్లిక్ న్యూస్) జూన్ 4 ఆటో వేలు అన్న కష్టంతో బతుకుతున్న నిరుపేద కుటుంబం ఈరోజు ఆయన కుటుంబానికి పెద్ద దిక్కు అయినా అనారోగ్యం వల్ల హాస్పిటల్ పరిమితమయ్యారు అందువలన దాతలు ఆర్థిక సాయం చేయాలని అందరూ కలిసికట్టుగా ప్రాణాన్ని కాపాడుకుందాం నా పేరు ఆకాష్ వేలు, నేను బరువెక్కిన హృదయంతో మరియు వినయపూర్వకమైన అభ్యర్థనతో మిమ్మల్ని చేరుకుంటున్నాను. నా తండ్రి శ్రీ వేలు ప్రస్తుతం ప్రాణాంతకమైన వైద్య పరిస్థితితో పోరాడుతున్నారు, దీనికి తక్షణ న్యూరో సర్జరీ మరియు ఊపిరితిత్తుల చికిత్స అవసరం. ఆయన బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు మరియు ప్రతి క్షణం ఆయన మనుగడకు కీలకం.నా తండ్రి ఈ కష్టాన్ని అనుభవించడం నేను ఎదుర్కొన్న అత్యంత బాధాకరమైన అనుభవాలలో ఒకటి. ఆయన ఎల్లప్పుడూ మా కుటుంబంలో బలానికి మూలస్తంభంగా ఉన్నారు - నిజాయితీ, ప్రేమ మరియు కష్టపడి పనిచేసే వ్యక్తి. ఇప్పుడు, ఆయనకు మేము అందించగల బలం మరియు మద్దతు అవసరం. వైద్యులు తమ వంతు కృషి చేస్తున్నారు, కానీ ప్రాణాలను రక్షించే చికిత్సలను కొనసాగించడానికి, మాకు మీ సహాయం అవసరం.ఆయన కొనసాగుతున్న చికిత్స ఖర్చు ?15,00,000. ఇందులో సంక్లిష్టమైన న్యూరో సర్జరీ, ఊపిరితిత్తుల సంరక్షణ, %×జఖ% మద్దతు మరియు ఖరీదైన మందులు ఉన్నాయి. దురదృష్టవశాత్తు, ఈ మొత్తం మా ఆర్థిక స్తోమతకు మించి ఉంది. చికిత్స ప్రారంభించడానికి మేము చేయగలిగినదంతా ఖర్చు చేసాము, కానీ ఇప్పుడు మేము సహాయం లేకుండా ముందుకు సాగలేని దశలో ఉన్నాము. ఈ నిరాశాజనకమైన సమయంలో మేము మీ సహాయం కోరుతున్నాము. ఏదైనా సహకారం, ఎంత చిన్నదైనా, అతని చికిత్సను కొనసాగించడానికి మరియు అతను కోలుకునే అవకాశాన్ని ఇవ్వడానికి మమ్మల్ని దగ్గర చేస్తుంది. మీరు దానం చేయలేకపోతే, దయచేసి సహాయం చేయడానికి ఇష్టపడే ఇతరులతో ఈ సందేశాన్ని పంచుకోవడాన్ని పరిగణించండి. ప్రతి దయగల చర్య కూడా ముఖ్యమైనది. ఇది కేవలం డబ్బు గురించి కాదు ఇది తండ్రిని, భర్తను, స్నేహితుడిని కాపాడటం గురించి. మీ మద్దతు మా కుటుంబానికి ప్రపంచాన్ని సూచిస్తుంది మరియు ఇతరుల సంరక్షణ కోసం తన మొత్తం జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తికి ఇది ఆశను తెస్తుంది. మీ సహాయంతో, అతను దీనిని అధిగమిస్తాడని మేము నిజంగా నమ్ముతున్నాము. మా కథను చదివి మాతో నిలిచినందుకు ధన్యవాదాలు. ఈ కీలకమైన సమయంలో మీ కరుణ, ప్రార్థనలు మరియు దాతృత్వానికి మేము మాటలకు మించి కృతజ్ఞులం.

# ఏరియా ప్రభుత్వ వైద్యశాల లో యోగ క్లాసులు నిర్వహించిన యోగ గురూజీ గాడిపర్తి సీతారాం

## వైద్యులకు మానసిక విశ్రాంతికి " యోగ " ఎంతో ఉపయోగం... చైర్మన్ " ఏపూరి నాగేశ్వరరావు "



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్4 (రిపబ్లిక్ న్యూస్)** యోగాంధ్ర సన్నాహక కార్యక్రమాల లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శ నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, నందిగామ డివిజనల్ అధికారి బాలకృష్ణ , తహశీల్దార్ సురేష్ బాబు వారి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, కమీషనర్ రమణబాబు వారి సహకారం తో ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఏరియా ప్రభుత్వ వైద్యశాల లో బుధవారం రోజున వైద్యశాల చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు సూపరింటెండెంట్ డాక్టర్. సత్యనారాయణ వారి ఆధ్వర్యం లో యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు వారి సౌజన్యం తో అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగ చేసేందుకు వీలుగా సన్నాహక యోగ కార్యక్రమాలలో భాగంగా వైద్యశాల లోని వైద్యులకు యోగా క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ యోగా వలన మానసిక విశ్రాంతి కి , శారీరక ఆరోగ్యం తో పాటు మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డాక్టర్. సత్యనారాయణ, నందిగామ మండల యోగాంధ్ర కో - ఆర్డినేటర్ డాక్టర్. కృష్ణమోహన్, ఇతర అన్ని విభాగాల వైద్యులు, నర్సులు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం కుప్పం గడ్డపైన భారీ ర్యాలీ




**కుప్పంరిపబ్లిక్ న్యూస్ ప్రతినిధి జూన్ 4** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదు. కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైంది. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారు. 50 ఏళ్లకే పింఛను అందిస్తామన్న హామీని కూడా అమలు చేయడం లేదు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నారు, అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారని విమర్శించారు. వైయస్ ఆర్ సీపీ హయాంలో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించాము . 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశాము. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తొలి సంతకాలతో వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి గారు, వైఎస్ జగన్ గారు మాత్రమే, చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయ్యారు.. హామీలు ఇవ్వడం, కాలయాపన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారింది.చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమం ఎక్కడుంది? అభివృద్ధి జాడేది? కేఆర్ భరత్ గారు ప్రశ్నించారు

# అనాధ పిల్లలకు ఆదుకుంటున్న హరిత అడ్వకేట్




**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) ప్రతినిధి జూన్ 4** కుప్పం తాలూకా కుప్పం సమీపంలో గల వణ్యకుల క్షత్రియ కళ్యాణ మడపం ప్రక్కన, వున్న రక్షణ అనాధ మరియు వృద్ధ ఆశ్రమంలో అనాధ అయిన సురేష్ అను 30 సంవస్తరాల వయస్సుగల అనాధ అబ్బాయి గత కొంత కాలంగా ఆశ్రమంలో వున్నాడు. సురేష్ కు ఎవరు అన్ని బాందవ్యాలు తామే అని అంటూ ముందు వుండి సురేష్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేకు కట్ చేసి సంభరం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫౌండర్ హరిత న్యాయవాది, మెంబెర్ ఉన్నమలై, ఇతర సొసైటీ మెంబెర్స్ పాల్గున్నారు

# చంద్రబాబు మోసాన్ని వెన్నుపోటు దినంతో నిలదీద్దాం

## వైస్సార్సీపీ చిత్తూర్ సమన్వయకర్త ఎం.సీ. విజయానంద రెడ్డి.





**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 4 జూన్ (రిపబ్లిక్ న్యూస్ ):** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చనందున వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు 04/06/2025 నాడు వెన్నుపోటు దినం గా పరిగణిస్తూ చిత్తూరు జిల్లా కేంద్రంలో చిత్తూర్ నియోజక వర్గ వైస్సార్సీపీ శ్రేణులు చెత జరపపడిన వెన్నుపోటు దినం సందర్భంగా చిత్తూరు నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త ఎం.సీ.విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగినది, స్థానిక పి.వి. కె.ఎన్ కాలేజీ నుండి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగిన ఈ ర్యాలీ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వైస్సార్సీపీ నాయకులు వైస్సార్సీపీ విజయానంధరెడ్డి అభిమానులు మరియు వైస్సార్సీపీ కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# ఘనంగా పాతపేట గంగ జాతర

## పాల్గొన్న పలమనేరు ఎంఎల్ఏ అమరనాథ్ రెడ్డి




**బైరెడ్డిపల్లి మండల ప్రతినిధి జూన్ 04,రిపబ్లిక్ న్యూస్!** బైరెడ్డి పల్లి మండలం పాతపేట గ్రామంలో వెలసిన శ్రీ బాట గంగమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి,స్థానిక భక్తులు గరిగలతో పురవీధుల గుండా మేళతాళాలు మరియు పచ్చటి తోరణాల మధ్య శిరస్సు ఊరేగింపు జరిగింది,మరియు చుట్టు పక్క గల గ్రామాల ప్రజలు భక్తితో తమ కోర్కెలను తీర్చుకున్నారు, జాతరలో పలమనేరు ఎంఎల్ఏ అమరనాథ్ రెడ్డి మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు,ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం తెలియజేయగా ఆయనకు జాతర కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు ,వర్షాలు మరింతగా కురిసి పంటలు బాగా పండాలని గంగమ్మ తల్లి దీవెనలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వెడుకున్నట్లు ఆయన తెలియజేశారు ఈకార్యక్రమములో స్థానిక నాయకులు సుబ్రమణ్యం శెట్టి తో పాటు వికోట మండల నాయకులు రంగనాథ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారీ ఎత్తున "వెన్నుపోటు దినం" నిరసన కార్యక్రమానికి బయలుదేరిన మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు

**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్ )జూన్ 4**



ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి గెలిచిన తర్వాత పథకాలను అమలు చేయకుండా ప్రజల్ని "వెన్నుపోటు" పొడిచిన చంద్రబాబు ప్రభుత్వం మోసపూరిత విధానానికి వ్యతిరేకంగా మండలం నుండి పలు వాహనాలు లో మదనపల్లి జరిగిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి మండల వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లి నిరసన కార్యక్రమం చేపట్టారు.మదనపల్లి వైసీపీ సమన్వయ కర్త నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో వాల్మీకి సర్కిల్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీగా వెళ్లి కార్యాలయం చేరుకుని సబ్ కలెక్టర్ కి మెమోరాండం వినతి పత్రం అందజేసిన నిసార్ అహ్మద్,మండల వైసీపీ నాయకులు,మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రం లో ప్రజలకు ఏమి చేశారని చెప్పాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం లో ఎన్నో సంక్షేమ పథకాలు జగన్మోహన్ రెడ్డి అందించారని, మోస పూరిత వాగ్దానాలు చేసి ముఖ్య మంత్రి అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవ రెడ్డి, జడ్పీటీసీ రామచంద్రారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ బిసి ఉపాధ్యక్షులు గెవన్న, ఎంపిపి కుసుమ కుమారి, కొండూరు కృష్ణా రెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, నియోజకవర్గ బిసి నాయకులు దొడ్డి పల్లె ఆనంద,మినికి సుబ్బారెడ్డి, సుజ్ఞాన మూర్తి,సి హెచ్ ప్రకాష్ తిమ్మారెడ్డి,దర్శన్ గౌడ్,జనరల్ సెక్రటరీ బాలాజీ,మండల బిసి సెల్ అధ్యక్షులు రెడ్డి వీరే గౌడ్, వైసీపీ మండల మైనారిటీ అధ్యక్షులు ఎస్ సర్దార్ బాషా,సర్పంచ్ లు రెడ్డెప్ప నాయుడు,ఎంపిటీసీ మస్తాన్,ఉదయ్ శంకర్ రెడ్డి, జీకే చంద్ర,ఉపసర్పంచ్ దొర బాబు,కృష్ణప్ప, కొమ్ము నారాయణ స్వామి, శివ, అంబరీష్,పాలు డైరీ విజయ్, విజయ్ రామరాజు, షాంషీర్, మున్వర్ బాషా, ముక్తా ర్ బాషా, శాంత కుమార్, మున్నా, హరి, శీన, సోము, మౌల, నూర్ష తదితరులు పాల్గొన్నారు.

# శిరివెళ్ల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**శిరివెళ్ల/నంద్యాల ప్రతినిధి, జూన్ 04, రిపబ్లిక్ న్యూస్ :-**
65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రభుత్వ చౌక దుకాణ డీలర్లను ఆదేశించారు. బుధవారం శిరివెళ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ చౌక దుకాణం, తాసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

శిరివెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తూ స్టాక్ మేరకు నిల్వలను పరిశీలిస్తూ ఇప్పుడు వరకు ఎంత పంపిణీ చేశారు? ఇంకా పంపిణీ చేయాల్సిన సరకు వివరాలను స్టాక్ రిజిస్టర్ లో పరిశీలించారు. ప్రతి ప్రభుత్వ చౌక దుకాణం వద్ద సమయ వేళలు పేర్కొంటూ అందరికీ కనపడేలా బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. కార్డుదారులకు నిత్యావసర వస్తువులను పారదర్శకంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు.

తొలుత కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ కాలం చెల్లిన మందులను పంపిణీ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. నెలలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రతతా చర్యలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్లు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో వుండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. మార్గమధ్యంలో గ్యాస్ డెలివరీ చేసే బాయ్ నుండి బిల్లులను పరిశీలిస్తూ గ్యాస్ ధర కంటే అధికంగా వసూలు చేయడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ మరోసారి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. రేషన్ దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీలను తాసిల్దారులు తనిఖీలు చేస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**పోలీస్ శాఖకు రూ.7 లక్షల విలువ గల 04 డ్రోన్ కెమెరాలను అందజేసిన**

# అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం

**అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పటిష్టం చేయనున్న నంద్యాల జిల్లా పోలీసులు**





**నంద్యాల క్రైం, జూన్ 4, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా పోలీసుశాఖలో డ్రోన్ వ్యవస్థను బలోపేతం కానుంది. ఇప్పటికే ప్రతి సబ్ డివిజన్ కు డ్రోన్ వినియోగించగల నైపుణ్యం చెందిన పోలీసులను నియమించడంతో పాటు వారికి డ్రోన్ కెమెరాలను ఇచ్చి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా మరిన్ని డ్రోన్ కెమెరాలు పోలీసు శాఖకు అందజేయడంతో నిఘా పటిష్టం చేయనున్నారు. సామాజిక సేవలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి నంద్యాల పోలీస్ శాఖకు సుమారు రూ.7 లక్షల విలువగల 4 డ్రోన్ కెమేరాలను బుధవారం పోలీస్ శాఖకు అందజేసిన అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం వారిని,ఒక డ్రోన్ పోలీస్ శాఖకు అందజేసిన ఆర్జియం కళాశాల యాజమాన్యం వారిని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించి శాలువాలతో సన్మానించడం జరిగింది. డ్రోన్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు...దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు, ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ తో అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట... అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. అంతేకాకుండా... హైవేలపై బైక్ రేసులు అరికట్టుట, రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలను పసిగట్టడం, డ్రగ్స్ విక్రయం, సేవించడం, మారుమూల ప్రాంతాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, గ్రామ, పట్టణ శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం%౫% వంటి చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో ఈ డ్రోన్స్ బాగా ఉపయోగపడతాయన్నారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని నిర్మానుష్య ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుంది. నేటి పోలీసు విధులకు టెక్నాలజీతో కూడిన డ్రోన్ల సేవలు తోడైతే నేరాలు నివారించేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ప్రతినిధులు అంజన్ ప్రకాష్, వంశీకృష్ణలు, ఆర్.జి.ఎం కళాశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిసిఆర్సి కార్డులను కౌలు రైతులకు పంపిణీ చేయండి

**నిత్యవసర సరుకులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయండి**

**65 సం.లు పైబడిన వారి ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు పంపిణీ**

**పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి**

**నీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల ప్రతినిధి, జూన్ 04, రిపబ్లిక్ న్యూస్ :-**
జిల్లాలోని అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రభుత్వ చౌక దుకాణాల నిత్యవసర సరుకుల పంపిణీ, పబ్లిక్ పర్సెప్షన్ (ప్రజా అభిప్రాయం), సిసిఆర్సి కార్డులు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై తహశీల్దార్లు, ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. సిసిఆర్సి కార్డుల పంపిణీకి సంబంధించి ఇప్పటి వరకు కేవలం 1606 సిసిఆర్సి కార్డులను మాత్రమే పంపిణీ చేశారన్నారు. పగిడ్యాల, పాణ్యం మండలాల్లో తక్కువ శాతం పంపిణీ చేయడం జరిగిందని... ప్రభుత్వం నిర్దేశించిన 30 వేల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని జూన్, జూలై మాసపు చివరిలోగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల నుండి ప్రభుత్వ చౌక దుకాణల నుండే నిత్యవసర సరుకుల పంపిణీని తాసిల్దార్ లు పరిశీలించాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణల డీలర్లు ప్రతి ఎఫ్పి షాపు వద్ద దుకాణం నెంబరు, సమయ వేళలు పేర్కొంటూ ఉన్న బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సరకుల నిల్వల వివరాలతో పాటు సరకుల వివరాలను కూడా బోర్డులో వ్రాసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తహశీల్దార్లను డీలర్లతో సమావేశం నిర్వహించుకొని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఉ.8 గంటల నుండి మ.12 గంటల వరకు సా.4 గం.ల నుండి 8 గం.ల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడంతోపాటు మ.12 నుండి సా.4 గం.ల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యవసర వస్తువులు డీలర్లు పంపిణీ చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు.లిపబ్లిక్ పర్సెప్షన్ (ప్రజాభిప్రాయం)కు సంబంధించి ప్రభుత్వ పథకాల పట్ల ప్రజాభిప్రాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. దీపం పథకం క్రింద లబ్ధిదారులకు అందజేసే ఉచిత గ్యాస్ సిలిండర్లకు రసీదులో ఉన్న ధర కంటే ఎక్కువ ధరను గ్యాస్ డెలివరీ బాయ్స్ తీసుకోవడం జరుగుతుందని వాటి వల్ల ప్రజల నుండి మిశ్రమ స్పందన వస్తుందని అందుకు అధిక ధరలు వసూలు చేయకుండా ఉండేలా వాటిపై దృష్టి సారించాలని సంబంధిత గ్యాస్ డెలివరీ ఏజెన్సీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తహశీల్దార్లు, ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పరిష్కరించడంతో పాటు రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సరైన ఎండార్స్మెంట్ ఇచ్చేలా చూడాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నీటి పన్ను వసూలుకు సంబంధించి రైతుల వివరాలను అప్డేట్ చేయడం జరిగిందని, రైతులు నీటి పన్నులు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. సదరు నగదు ద్వారానే కెనాల్స్ నిర్వహణ పనులు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

# బీసీ చైతన్య వేధిక రాష్ట్ర కార్యదర్శి గా నందవరం శ్రీనివాసులుఏకగ్రీవ ఎన్నిక



**నంద్యాల జూన్ 4 (రిపబ్లిక్ న్యూస్)** :రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో మాత్రమే బీసీల జపం చేస్తూ, అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలను విస్మరిస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలన్న లక్ష్యం తో బీసీ చైతన్య వేధిక ఆధ్వర్యంలో, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నాడు విజయవాడ నగరంలోని గాంధీనగర్ లో ఉన్న ప్రెస్ క్లబ్ నందు బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస రావు సారధ్యంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లా నుండి బీసీ చైతన్య వేధిక రాష్ట్ర కార్యదర్శిగా నందవరం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. అనంతరంజాతీయ అధ్యక్షులు వి. శ్రీనివాసరావు రాష్ట్ర కార్య దర్శిగా ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా నందవరం శ్రీనివాసులు పాత్రికేయులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో బీసీలు ఎన్నిల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు గుర్తుకు వస్తారని, ఎన్నికల అనంతరం బీసీల పరిస్థితి, అధోగతి గా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు.రాష్టంలో బీసీలు 65% ఉన్నపటికీ, అగ్రవర్ణాల చేతుల్లో బీసీల భవిష్యత్తు వుందని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా బీసీలు ఏకం కావాలని,రాజ్యాంగంలోని బీసీల హక్కుల పోరాటం చేయడానికి ముందడుగు వేయాలని పిలుపు నిచ్చారు. జాతీయ అధ్యక్షులు వి. శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు అన్నం వెంకటేశ్వర రావు లు నా మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా వంతు భాద్యత గా బీసీ చైతన్య వేధిక ను బలోపేతం చేస్తానని, వారికి ఎల్లప్పుడూ విధేయుడు గా నావంతు బాధ్యతలను నిర్వహిస్తామని తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో

# కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలి

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 4)**
ప్రజలు కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

ఈ సంధర్బంగా బుధవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ నెల 7 వ తేదిన బక్రీదు పండుగ సంధర్బంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...

ప్రజలు కుల, మతాలనే బేధం లేకుండా భక్తి ప్రపత్తులతో అధ్యాత్మిక వాతవరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు. అందరూ కలిసి మెలిసి సోదర భావంతో శాంతియుతంగా ఉండాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే, చట్టాలకు లోబడి ఉండాలన్నారు. చట్టాలను గౌరవించాలన్నారు.

ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. చట్టాన్ని చేతుల్లోకి చేతుల్లో తీసుకోకుండా సమాచారం ఇస్తే పోలీసుల పరంగా న్యాయం చేస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కర్నూలు జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా కొనసాగుతుందన్నారు.

ఎక్కడైనా సమస్యలుంటే డయల్ 100 కి గాని, స్థానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను పటిష్టం చేస్తామన్నారు.

అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ... సుహృద్భావ వాతావరణం కల్పించడం కోసం కృషి చేయాలన్నారు. సమయస్ఫూర్తితో ఉండాలన్నారు. వదంతులు నమ్మకూడదన్నారు. సమాజంలో అందరూ సమిష్టి గా ఉంటూ బక్రీదు పండుగ, త్వరలో వచ్చే వినాయకచవితి పండుగలను ప్రశాంతవాతావరణంలో జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలన్నారు.

కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలోని బాలజీ నగర్ %-% స్టాంటన్ పురం మధ్యలో ఒక పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని మత పెద్దలు జిల్లా ఎస్పీ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు ఇంచార్జ్ డిఎస్పీ శ్రీనివాసాచారి, మత పెద్దలు, ప్రభుత్వ ఖాజీ మౌలానా షేక్ అబ్దుల్ సలాం, మౌలానా సయ్యద్ జాకీర్ అహమ్మద్ రషాధి, సందడి చంద్రశేఖర్, గోరంట్ల రమణ, ఇంథియాజ్ ఖాన్ , షాన వాజ్, సిఐలు... తేజమూరి, కేశవరెడ్డి, రామయ్యనాయుడు, నాగరాజా రావు, తదితరులు పాల్గొన్నారు.




ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com